బుధవారం 13 మే 2026

# తెలంగాణ గీతం
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 82 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

**విలేకరులు కావలెను**

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

## కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని
# సహించేది లేదు



- బాధ్యతాయుతంగా వ్యవహరించండి
- ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలు తప్పవు
- రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని దిశానిర్దేశం
- కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశాలు
- ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్‌కు తరలించాలన్నారు. రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. - మిగతా3లో

## అప్పు పుట్టదు, సర్కార్
# పైసా విదిల్చదు




- వడ్డీలు, జీతాలు ఇవ్వలేని దుస్థితిలో జీహెచ్ఎంసీ
- బల్దియా నెత్తిన రూ.5 వేల కోట్లకు పైగా రుణభారం
- కష్టంగా మారిన కిస్తీల చెల్లింపులు
- ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి
- పెండింగ్ బిల్లుల కోసం రూ.300 కోట్ల బ్యాంకు రుణం

హైదరాబాద్

జీహెచ్ఎంసీ భారీగా ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయింది. దీన్ని ప్రభుత్వమే భరించాలంటూ సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) కమిటీ చేసిన సిఫార్సుకు ప్రభుత్వ మొండిచేయి చూపడం బల్దియాను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అప్పులకు నెలవారీ కిస్తీలు చెల్లించడమే కష్టంగా ఉంది. జీహెచ్ఎంసీలో ఉద్యోగులకు జీతాలివ్వడం కూడా సమస్యగా మారిందని, ఇక పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణం, పౌర సేవల సంగతేంటని జీహెచ్ఎంసీ భయపడిపోతోంది. గత సర్కారు హయాంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం పేరుతో పెద్దఎత్తున పైవంతెనలు, అండర్ పాస్‌లు నిర్మాణమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం పేరుతో వరద నాలాలను నిర్మించారు. సీఆర్ఎంపీ (రహదారుల సమగ్ర నిర్వహణ కార్యక్రమం) పేరుతో ప్రధాన రహదారుల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. ఇలా ఈ మూడు కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ ఐదు సార్లు - మిగతా3లో

## శబరిమల ఆచారాల్లో సంస్కరణ ఁ కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం

- శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు
- ఈ సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ప్రజలందరూ ఏకతాటిపైకి వస్తే తాము అంగీకరిస్తామని వెల్లడి






# నీట్ పరీక్ష రద్దు

- సీబీఐ దర్యాప్తునకు ఆదేశం
- త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్న ఎన్‌టీఏ
- మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష రద్దు చేయాలని ఎన్‌టీఏ నిర్ణయం
- చెల్లించిన ఫీజు రీఫండ్- సీబీఐ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడి

## అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం



- ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు
- అసోంలో వరుసగా మూడోసారి కొలువుదీరిన ఎన్‌డీఏ ప్రభుత్వం

2



## ప్రధాని అమృత్ కాలం దేశానికి విషంగా మారింది

- నీట్ రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన
- ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న రాహుల్

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు
# ముహూర్తం ఫిక్స్!

- సొంతిళ్లు లేని వారికి రాష్ట్ర సర్కార్ గుడ్ న్యూస్..
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన
- సొంతిళ్లు లేని నిరుపేదల కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు
- నియోజకవర్గమే యూనిట్‌గా స్థలాల గుర్తింపు
- ప్రభుత్వ భూమి అంగుళం కూడా అన్యాక్రాంతమైతే సహించేది లేదు




హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు. సొంతిళ్లు లేని నిరుపేదల కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలను వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతను విజయవంతంగా పూర్తి చేస్తోందని, దీనికి సంబంధించిన పూర్తి స్థాయి - మిగతా3లో



## తెలుగు రాష్ట్రాలకు తాగునీటి విడుదల

- కేఆర్ఎంబీ నిర్ణయం
- ముగిసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం
- తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు నిర్ణయం
- శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కుదిరిన అంగీకారం

హైదరాబాద్

తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కేఆర్ఎంబీ అంగీకారం తెలిపింది. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి - మిగతా3లో



## బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ

- విజయ్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన షణ్ముగం
- బలపరీక్ష నేపథ్యంలో షణ్ముగం, విజయ్ భేటీకి ప్రాధాన్యం

## ముళ్లకంచెకు భయపడేది లేదు

- సరిహద్దుల్లో బంగాల్ బార్బ్‌వైర్‌పై స్పందించిన బంగ్లా
- సరిహద్దులో కంచె నిర్మాణంపై బంగాల్ ప్రభుత్వం నిర్ణయం
- స్పందించిన బంగ్లాదేశ్
- సరిహద్దు భద్రత విషయంలో భారత్ మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని వ్యాఖ్య



## శబరిమల ఆచారాల్లో సంస్కరణ కావాలని ప్రజలు కోరితే

# మేము అంగీకరిస్తాం

శబరిమలలోకి రుతుక్రమ వయసు గల మహిళలను మినహాయించడం ఒక నిషిద్ధం అవుతుందా లేదా అనేది అంతిమంగా వ్యక్తిగత మనస్సాక్షికి సంబంధించిన విషయమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ద్వారా ఈ పద్ధతికి సామాజిక సంస్కరణలు అవసరమని సమష్టిగా నిర్ణయిస్తే, అటువంటి సంస్కరణలను కోర్టు అంగీకరించే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది. శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళ వివక్షపై దాఖలైన పిటిషన్లు, దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటిస్తున్న మత స్వేచ్ఛ పరిధి, విస్తృతికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బీ వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చిలతో కూడిన 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.



### రుతుక్రమ వయసే అసలు సమస్య

ఈ కేసులో కొన్ని పక్షాల తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది విజయ్ హన్సరియా కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల ఆలయం విషయంలో మహిళలపై ఆంక్షలు విధించడానికి గల ముఖ్య కారణం వారి రుతుక్రమ వయసేనని అన్నారు. "నన్ను ఒక 10 ఏళ్ల బాలికగా పరిగణించండి. నేను కుటుంబంతో కలిసి ఆలయానికి వెళు_న్నాను. రుతుక్రమం వయసొచ్చిన తర్వాత నేను ఆలయానికి వెళ్లడం నిషిద్ధం" అని హన్సరియా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు పదేళ్ల వయసులో ఆలయంలోకి ప్రవేశించడాన్ని నిషిద్ధంగా భావిస్తే అది నిషిద్ధమే. అలా భావించకపోతే ఏదీ కాదు. మీరు దానిని ఎలా చూస్తారన్నదే ప్రశ్న. ఒక భక్తుడు, భక్తుడు కానివారు దానిని ఎలా చూస్తారన్నదే దానిపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమ మనస్సాక్షిని అనుసరించాలి" అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు.

తాను ఒక భక్తుడినే అయినా, కొందరు శబరిమల ఆలయంలోకి రుతుక్రమం అయ్యే మహిళలు ప్రవేశించడం నిషిద్ధమని అంటారని సీనియర్ అడ్వకేట్ విజయ్ హన్సరియా సుప్రీంకోర్టుకు తెలియజేశారు. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని తన మనస్సాక్షి నిషిద్ధంగా గానీ, కళంకంగా గానీ పరిగణించదని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం రూపొందించిన రాష్ట్ర చట్టాన్ని, అది మతపరమైన ఆచారాలను ప్రభావితం చేస్తుందన్న ఏకైక కారణంతో కొట్టివేయకుండా సమర్థించాలని సుప్రీంకోర్టును కోరారు. "ఇది ఒక మతపరమైన ఆచారం. దీనికి సామాజిక సంస్కరణ అవసరం. అయినప్పటికీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 2(బి) కింద ఒక చట్టం చేసినప్పటికీ అది ఒక ఆవశ్యక మతపరమైన ఆచారం అనే కారణంతో ఆ చట్టాన్ని కొట్టివేయలేం. ఎందుకంటే ఆర్టికల్ 26 (బి), ఆర్టికల్ 25 (1)తో పాటు ఆర్టికల్ 26ను కూడా ఆ ఆచారం అధిగమిస్తుంది" అని విజయ్ హన్సరియా తెలిపారు.

### సీజేఐ కీలక వ్యాఖ్యలు

ఉదాహరణకు, ఏదైనా రాష్ట్రం అన్ని వయసుల మహిళలను ఆలయంలోకి ప్రవేశాన్ని అనుమతిస్తూ చట్టం చేస్తే అది ఆర్టికల్ 26 (బి)ని ఉల్లంఘిస్తోందనే కారణంతో ఆ చట్టాన్ని కొట్టివేయవచ్చా? అని హన్సరియా సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సమాధానమిచ్చారు. అలాంటప్పుడు భవిష్యత్తులో న్యాయస్థానాలు తీర్పు వెలువరించడానికి సంకోచిస్తాయని అభిప్రాయపడ్డారు. "ఈ దేశ ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారా శబరిమలలో మహిళల ప్రవేశంపై ఆంక్షల సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ఏకతాటిపైకి వచ్చినట్లైతే న్యాయస్థానం దానిని ఒక సామాజిక సంస్కరణగా అంగీకరిస్తుంది. కానీ అది ప్రజల కోరికలకు, అభీష్టానికి వ్యతిరేకంగా ఉంటే న్యాయస్థానం జోక్యం చేసుకుంటుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

### ఇదీ కేసు నేపథ్యం?

శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని 2018లో ఐదుగురు జడ్జీల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎత్తివేసింది. ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలు కాగా, 9 మంది సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం విచారణ చేపట్టింది.

# ముళ్లకంచెకు భయపడేది లేదు

భారత్- బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణం కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ నూతనంగా ఏర్పాటైన బంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై బంగ్లాదేశ్ స్పందించింది. ముళ్లకంచెకు బంగ్లాదేశ్ భయపడదని ఆ దేశ విదేశాంగ వ్యవహారాల సలహాదారు హుమయున్ కబీర్ తెలిపారు. సరిహద్దు భద్రత విషయంలో భారత్ మరింత మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఢాకాలో మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. బంగాల్ ప్రజలు, ప్రభుత్వం ముళ్ల కంచెకు భయపడదని హుమాయున్ కబీర్ తెలిపారు. దేశ ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైనప్పుడు భారత్‌తో చర్చలు జరుపుతామని తెలిపారు. తాము మాట్లాడాల్సిన అవసరం ఉన్న చోట తప్పకుండా మాట్లాడతామని అన్నారు. కొత్త బంగాల్ ప్రభుత్వ ఎన్నికల ప్రచార వ్యాఖ్యలు నిజంగా అమల్లోకి వస్తాయా లేదా అనేది గమనిస్తామని చెప్పారు. భారత్ అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని తెలిపారు. తమ సంబంధాలు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వంతోనే ఉంటాయని పేర్కొన్నారు. భారత్- బంగ్లాదేశ్ మధ్య ప్రజల మధ్య సంబంధాలు మరింత బలపడాలంటే సరిహద్దు భద్రత విషయంలో భారత్ మానవీయ దృక్పథాన్ని అవలంబించాలని కబీర్ సూచించారు. ఇప్పటికే కొన్ని సవాళు ఉన్నప్పటికీ, రెండు దేశాల నాయకత్వం ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడంపై కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.



### సరిహద్దు భద్రతపై అధికారి కఠిన వైఖరి

బంగాల్?లో ఎన్?డీఏ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం సువేంద్ అధికారి నేతృత్వంలో సోమవారం తొలి క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు కంచె నిర్మాణానికి అవసరమైన భూములన్నింటినీ బీఎస్?ఎఫ్?కు అప్పగిస్తామని పేర్కొంది. మరో 45రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపింది. సరిహద్దు కంచె నిర్మాణానికి అవసరమైన భూముల బదిలీని గత ప్రభుత్వం తృణమూల్ కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసిందని బీజేపీ చాలా కాలంగా ఆరోపిస్తోంది. అయితే స్థానిక ప్రజల జీవనోపాధి, భూసంబంధిత సమస్యలను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని టీఎంసీ వాదిస్తూ వచ్చింది. అయితే బంగాల్ ఎన్నికల ప్రచార సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న భూములన్నింటినీ 45 రోజుల్లో బీఎస్?ఎఫ్?కు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు.

### 850 కిలోమీటర్ల మేర కంచె పెండింగ్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, బంగాల్‌కు బంగ్లాదేశ్‌తో మొత్తం మొత్తం 4,097 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. అందులో ఇప్పటికే సుమారు 3,240 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం పూర్తయ్యింది. ఇంకా దాదాపు 850 కిలోమీటర్ల ప్రాంతంలో కంచె నిర్మాణం మిగిలి ఉండగా, అందులో 175 కిలోమీటర్లు క్లిష్ట భూభాగంగా గుర్తించారు.

తొలి క్యాబినెట్ సమావేశంలో కంచె నిర్మాణం గురించే కాకుండా పలు కీలక నిర్ణయాలు కూడా తీసుకుంది సువేందు సర్కార్. కేంద్రం తీసుకొచ్చిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకంలో తమ రాష్ట్రాన్ని చేరుస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 1నుంచి ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపింది. అలాగే రాష్ట్రంలో మహిళలకు జూన్ 1 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లను తమ రాష్ట్రంలో కూడా అమల్లోకి తీసుకొస్తామని వెల్లడించింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన జూన్ 2025 జనగణన సర్క్యులర్‌ను తక్షణమే అమలు చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇక బంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా మనోజ్ అగర్వాల్ నియమితులయ్యారు.

# నీట్ పరీక్ష రద్దు

నీట్ ప్రశ్నాపత్రం లీక్, పరీక్ష నిర్వహణలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష మళ్లీ నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్ణయించింది. త్వరలోనే నీట్ యూజీ పరీక్ష తేదీలు ప్రకటిస్తామని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, సీబీఐ విచారణకు ఆదేశించింది పరీక్ష నిర్వహణలో పారదర్శకతను కాపాడటానికి, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్?డీఏ వెల్లడించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసు విభాగాల నుంచి అందిన నివేదికల ఆధారంగా పరీక్షా ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు తెలిపింది. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నట్లు నిర్ధారణ కావడం వల్ల పాత పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### ఫీజు రీఫండ్- త్వరలోనే కొత్త తేదీలు

విద్యార్థులకు ఊరటనిచ్చేలా ఇప్పటికే చెల్లించిన పరీక్ష ఫీజును తిరిగి రీఫండ్ చేయనున్నారు. మళ్లీ నిర్వహించే పరీక్ష కోసం విద్యార్థులు ఎలాంటి అదనపు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎన్?టీఏ తన సొంత వనరులతోనే ఈ పరీక్షను నిర్వహించనుంది. రీ-ఎగ్జామ్ తేదీలు, కొత్త అడ్మిట్ కార్డుల వివరాలను త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రకటిస్తారు. పరీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్?టీఏ, వ్యవస్థపై నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఈ నిర్ణయం తప్పలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది. మరోవైపు నీట్ పరీక్షలో తలెత్తిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించింది. సీబీఐ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఎన్‌టీఏ తెలిపింది. అందుకు అవసరమైన అన్ని రికార్డులు, పత్రాలు, సమాచారాన్ని అందిస్తామని పేర్కొంది. రాజస్థాన్‌లోని కోటాలో నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీకైనట్లు గుర్తించారు. కోటాలో కోచింగ్ సెంటర్లు ఇచ్చిన మెటీరియల్‌తో పోలి ఉన్నట్లు తేల్చారు. ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలు పరీక్షకు ముందు రాజస్థాన్‌తో కోచింగ్ సంస్థలు పంపిణీ చేసిన మెటీరియల్‌తో పోలి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈనెల 3న జరిగిన పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో నీట్ పరీక్షకు 42 గంటల ముందు వాట్సప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు నిర్ధారించారు. దీనిని విద్యార్థులకు రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారన్న ఆయన కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలు చేశారని గుర్తించామన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఎన్?టీఏ, నీట్ యూజీ-2026కి సంబంధించి అవకతవకలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. తర్వాత కేంద్ర విద్యాశాఖను సంప్రదించి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

### 22.79 లక్షల మంది హాజరు

దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ సహా వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-యూజీ పరీక్ష మే 3న పెన్-అండ్-పేపర్ విధానంలో జరిగింది. భారత్‌లోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో కలిపి 5,400కు పైగా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారు.

## ప్రధాని అమృత్ కాలం దేశానికి విషంగా మారింది

నీట్ రద్దుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చెబుతున్న అమృత కాలం యువత పాలిట విషంగా మారిపోయిందని అన్నారు. నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో తండ్రులు అప్పులు చేసి పిల్లలను చదివించారని, తల్లులు నగలమ్మి కోచింగ్ ఫీజులు కట్టారని రాహుల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తమ పిల్లలు నీట్ కోచింగ్ ఖర్చు భరించడం కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేశారని, కానీ ప్రతిఫలంగా వారికి పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా రంగంలో అవినీతి ఎదురవుతున్నాయని అన్నారు. లక్షల మంది పిల్లలు రాత్రింబవళ్లు నిద్రలేకుండా చదివారన్న ఆయన, ప్రభుత్వ వైఫల్యం వల్ల విద్యార్థులు దారుణంగా నష్టపోతున్నారని విమర్శించారు. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదని, తీవ్రమైన నేరమని మండిపడ్డారు. ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న కాంగ్రెస్ అగ్రనేత, చేయని తప్పుకు విద్యార్థులు మాత్రం శిక్ష అనుభవిస్తూనే ఉన్నారని దుయ్యబట్టారు. "నీట్ 2026 పరీక్షను రద్దు చేశారు. 22 లక్షలకు పైగా విద్యార్థుల కఠోర శ్రమ, త్యాగాలు, కలలను ఈ అవినీతి బీజేపీ ప్రభుత్వం నాశనం చేసింది. కొందరు తండ్రులు అప్పులు చేశారు. మరి కొందరు తల్లులు తమ నగలు అమ్ముకున్నారు. లక్షలాది మంది పిల్లలు రాత్రంతా మేల్కొని చదువుకున్నారు. దానికి ప్రతిఫలంగా వారికి పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యారంగంలో వ్యవస్థీకృత అవినీతి ఎదురయ్యాయి. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదు. ఇది యువత భవిష్యత్తుపై చేసిన నేరం. ప్రతిసారీ పేపర్ లీక్? మాఫియా తప్పించుకుంటుండగా, నిజాయితీపరులైన విద్యార్థులు మాత్రం శిక్షను అనుభవిస్తున్నారు. ఇప్పుడు లక్షలాది మంది విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థిక భారాన్ని భరించనున్నారు. ఒకరి తలరాతను కష్టంతో కాకుండా డబ్బు, పలుకుబడితో నిర్ణయిస్తుంటే ఇక చదువుకు అర్థం ఏముంటుంది? ప్రధానమంత్రి అమృత యుగం దేశానికి విష యుగంగా మారింది."

### 'లోపభూయిష్టమైన వ్యవస్థతో ప్రభుత్వం విద్యార్థులను శిక్షిస్తోంది'

మరోవైపు నీట్ రద్దుపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లోపభూయిష్టమైన వ్యవస్థతో ప్రభుత్వం విద్యార్థులను శిక్షిస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేంద్రంపై విరుచుకుపడ్డారు. "పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నీట్-యూజీ 2026 పరీక్ష మరోసారి రద్దయింది. రేయింబవళ్లు కష్టపడి చదువుకున్న లక్షలాది మంది విద్యార్థులు, పూర్తిగా లోపభూయిష్టమైన వ్యవస్థ కారణంగా శిక్షకు గురవుతున్నారు. ఏటా అదే కుంభకోణం, అవే సాకులు, అదే వేదన. ఈ విద్యార్థుల భవిష్యత్తును ఎవరు నాశనం చేశారు? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అవినీతి, అసమర్థత కారణంగా ఇంకెంతమంది యువ మేధావులు ఒత్తిడి, మానసిక వేదనను అనుభవించాల్సి వస్తుంది? నిష్పక్షపాతంగా వైద్య ప్రవేశ పరీక్షను నిర్వహించలేని ఒక దేశం, ఇతరులకు 'నవ భారతం' గురించి నీతులు చెప్పలేదు. లోపభూయిష్టమైన వ్యవస్థ. లోపభూయిష్టమైన జవాబుదారీతనం. లోపభూయిష్టమైన ప్రధాని." అని మాణికం ఠాగూర్? మండిపడ్డారు.

### నీట్‌ను రద్దు చేసిన ఎన్‌టీఏ

అంతకుముందు నీట్ యూజీ-2026 పరీక్ష రద్దు చేస్తూ నేషల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీఊూ) వెల్లడించింది. మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు తేలగా పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న చీఊూ, త్వరలో తేదీలు ప్రకటిస్తామని తెలిపింది. మరోవైపు ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం జదీ× విచారణకు ఆదేశించింది. చీఊూ లెక్కల ప్రకారం, భారత్?లోని 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాలను కలిపి సుమారు 5,400కు పైగా కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. దీనికి దాదాపు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

## బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ

తమిళనాడులో నూతనంగా ఏర్పడ్డ టీవీకే ప్రభుత్వం బలనిరూపణ చేసుకోవాల్సిన నేపథ్యంలో అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ అయ్యారు. అన్నాడీఎంకే నేత, ఎమ్మెల్యే షణ్ముగం ఇంటికి టీవీకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం విజయ్ వెళ్లి కలిశారు. అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలకు షణ్ముగం నేతృత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విజయ్‌కు మద్దతు ఇస్తామని షణ్ముగం ప్రకటించిన నేపథ్యంలో ఆయన వర్గంతో విజయ్ సమావేశమయ్యారు. బుధవారం అసెంబ్లీలో బలపరీక్ష ఉన్న నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, తమిళనాడు ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే కామరాజ్‌ను ఏఎంఎంకే నుంచి బహిష్కరించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత టీటీవీ దినకరన్ వెల్లడించారు. అధికార టీవీకే పార్టీకి ఏకపక్షంగా మద్దతు తెలిపి, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు పార్టీలోని అన్ని పదవుల నుంచి, ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు వివరించారు. అతడి విజయం కోసం పని చేసిన కార్యకర్తలు, నమ్మకంతో ఓటు వేసిన ప్రజలకు కామరాజ్ ద్రోహం చేశాడని విమర్శించారు. అసెంబ్లీలో సీఎం విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి కామరాజ్ మద్దతు ప్రకటించిన కొన్ని గంటలకే ఏఎంఎంకే అధినేత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

### జ్యోతిష్యుడికి కీలక పదవి

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన ఆస్థాన జ్యోతిష్యుడికి ప్రభుత్వంలో కీలక పదవిని కట్టబెట్టారు. రాధన్ పండిట్ వెట్రివేల్‌ను ముఖ్యమంత్రి రాజకీయ వ్యవహారాలకు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. విజయ్ ముఖ్యమైన పనులను చేపట్టే ముందు వెట్రివేల్‌ను సంప్రదిస్తారని తెలుస్తోంది. ఇటీవల మే 10న మధ్యాహ్నం 3 గంటల 45 నిమిషాలకు ప్రమాణ స్వీకారం అనుకున్నప్పటికీ వెట్రివేల్ సూచనతో ముహూర్తాన్ని ఉదయం 10 గంటలకు విజయ్ మార్చుకోవడం విశేషం. తమిళ రాజకీయాల్లో చాలా కాలం నుంచి వెట్రివేల్ చక్రం తిప్పుతున్నారు. దివంగత సీఎం జయలలిత సైతం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఈయననే సంప్రదించేవారని రాజకీయ వర్గాల్లో ప్రతీతి. బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే, అన్నా డీఎంకే నేతలకు ఈయన ఆస్థాన జ్యోతిష్యుడిగా మారారు. ఎన్నికలకు చాలాకాలం ముందే విజయ్ జాతకాన్ని విశ్లేషించిన వెట్రివేల్, ఆయనకు రాజకీయాల్లో అదృష్టం కలిసివస్తుందని జోస్యం చెప్పినట్లు తెలిసింది.

### ప్రజలకు ఇబ్బంది కలిగించేవారిపై కఠిన చర్యలు: టీవీకే

మరోవైపు ప్రజలకు అసౌకర్యం కలిగించేలా లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో పార్టీల బ్యానర్లు పెట్టడాన్ని నిషేధిస్తున్నట్లు అధికార టీవీకే పార్టీ నిర్ణయించింది. ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కార్యకర్తలకు వార్నింగ్ ఇచ్చింది. పార్టీ ప్రచారాల గురించి కాకుండా, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది.

## అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం

అసోంలో వరుసగా మూడోసారి దీజీూ నేతృత్వంలోని చీణూ ప్రభుత్వం కొలువు దీరింది. సీఎంగా హిమంత బిశ్వ శర్మ రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. గువాహటిలోని ఖానాపారా వెటర్నరీ కళాశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య సీఎంగా హిమంత బిశ్వ శర్మతో ప్రమాణం చేయించారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు చరణ్ బోరో, అజంతా నియోగ్, అతుల్ బోరా, రామేశ్వర్ తెలితో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, సర్బానంద సోనోవాల్, శివరాజ్ సింగ్ చౌహాన్, జ్యోతిరాదిత్య సింధియాలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. సుమారు లక్ష మంది ఎన్డీఏ మద్దతుదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### ప్రమాణ స్వీకారం వేళ తూటాలతో వ్యక్తి అరెస్ట్

ఇదిలా ఉండగా, అసోం ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వేదిక వద్ద ఒక వ్యక్తి బుల్లెట్ల పట్టుపడడం కలకలం రేపింది. పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకోగా, అతడి వద్ద కొన్ని తూటాలు ఉన్నట్లు తెలిపారు. ఖానాపారాలోని వెటర్నరీ కళాశాల మైదానం ప్రవేశ ద్వారం వద్ద జరిగిన భద్రతా తనిఖీల సమయంలో ఆ వ్యక్తి నుంచి ఈ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. విచారణ నిమిత్తం అతడిని అదుపులోకి తీసుకున్నామని అధికారి చెప్పారు. అయితే, ఆ వ్యక్తి నుంచి ఎటువంటి ఆయుధాలు మాత్రం లభించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈశాన్య భారత రాజకీయ యవనికపై అప్రతిహత శక్తిగా ఎదిగిన పేరు హిమంత బిశ్వ శర్మ. ఈయన 1969 ఫిబ్రవరి ఒకటిన జోర్హాట్‌లో కైలాష్ నాథ్ శర్మ , మృణాళిని దేవి దంపతులకు జన్మించారు. గువాహటిలో చదువుకున్న హిమంత బిశ్వశర్మ న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

# కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

-మొదటిపేజీ తరువాయి

ధాన్యం సేకరణలోని సమస్యలపై వివరాలను తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా ధాన్యం సేకరణలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతన్నలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఎం పూర్తి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

**లారీలు అందుబాటులో ఉండాలి**

సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులోకి తీసుకురాని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గిడ్డంగుల సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

**ధాన్యం సేకరణ సాఫీగా జరగాలి**

సేకరించిన ధాన్యాన్ని తాత్కాలికంగా రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్‌కు తరలించాలని సీఎం సూచించారు. వెసులుబాటు ఆధారంగా అక్కడి నుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దని చెప్పారు. అవసరమైన చోట పోలీసుల సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్?కు నివేదికలు పంపాలని తెలిపారు.



అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని సీఎం తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు.

కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

# బండి విషయంలో సీఎం ఎంట్రీ...

**కరీంనగర్ :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఒక మైనర్ బాలిక పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డారన్న ఆరోపణలు, దానిపై నమోదైన కేసులు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఉదంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బాధితులకు న్యాయం చేయడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ కేసు నమోదులో జరిగిన జాప్యంపై సీఎం రేవంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దీనిపై డీజీపీ సీవీ ఆనంద్‌ను స్వయంగా పిలిపించి వివరణ కోరారు. ఈ నెల 8నే బాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ, నిందితులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లలై నిమగ్నమైందని, అందుకే జాప్యం జరిగిందని డీజీపీ సీవీ ఆనంద్ వివరణ ఇచ్చారు. కేసు పూర్వాపరాలను నిశితంగా పరిశీలించిన ముఖ్యమంత్రి, తక్షణమే సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపాలని, ఎక్కడా సాక్ష్యాలు తారుమారు కాకుండా పారదర్శకమైన నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. "న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని" అధికారులను హెచ్చరించారు. తన 17 ఏళ్ల కుమార్తెను భగీరథ్ వేధిస్తున్నాడంటూ ఓ తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో పేట్‌బషీరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలు మైనర్ కావడంతో నిందితుడిపై కఠినమైన సెక్షన్లను ప్రయోగించారు. బాలికపై లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తన వంటి అంశాల ఆధారంగా ఈ అభియోగాలు మోపారు. కేసు విచారణ సాగుతుండగానే ఈ ఉదంతం మరో





మలుపు తిరిగింది. సదరు బాలిక తల్లిదండ్రులు తనను డబ్బుల కోసం బెదిరిస్తున్నారంటూ భగీరథ్ కరీంనగర్ పోలీసులను ఆశ్రయించారు. తన ప్రతిష్ఠను భంగం కలిగించేలా బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్ టూటౌన్ పోలీసులు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసు ఇరుపక్షాల ఫిర్యాదులతో క్లిష్టంగా మారింది. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించినట్లు తెలుస్తోంది. కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి ఇప్పటికే సైబరాబాద్ సీపీ నుంచి పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకున్నారు. దీనిపై లోతైన విచారణ జరిపేందుకు కమిషన్ ఒక ప్రత్యేక బెంచ్ ను ఏర్పాటు చేసింది. బాలిక భద్రత, మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని కమిషన్ విచారణను వేగవంతం చేయనుందిముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకోవడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. రాబోయే 24 గంటల్లో ప్రత్యేక బృందాలు బాధితులు, సాక్షుల నుంచి వాంగ్మూలాలను సేకరించనున్నాయి. బాధితురాలి స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ కేసులో తదుపరి అరెస్టులు లేదా ఇతర చర్యలు ఉండవచ్చు. రాజకీయంగా కూడా ఈ అంశం కాక రేపుతోంది. విచారణ పారదర్శకంగా జరగాలని అధికార పక్షం అంటుంటే, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తమ కుమారుడిని ఇరికించారని బీజేపీ శ్రేణులు భావిస్తున్నాయి. ఏది ఏమైనా, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, శాంతిభద్రతల విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# 47 డిగ్రీలకు చేరిన టెంపరేచర్

**అదిలాబాద్ :** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. మే 14వ తేదీ నుంచి మే 21వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా కురిసిన అకాల వర్షాల వల్ల కాస్త ఉపశమనం లభించినప్పటికీ.. ఇకపై భానుడి భగభగలు రెట్టింపు కానున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ వెల్లడించారు. ప్రధానంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరనుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల సెల్సియస్ దాటే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కుమురం భీమ్ ఆసిఫాబాద్ వంటి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలలను రెడ్ మార్క్ జిల్లాల జాబితాలో చేర్చారు. ఈ ప్రాంతాల్లో మే 14 నుండి వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంటుందన్నారు. గాలిలో తేమ శాతం తగ్గి, పొడి గాలులు వీయటం వల్ల వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇక భాగ్యనగర ప్రజలకు కూడా ఊరట లేదు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకపోవడమే



శ్రేయస్కరమని సూచిస్తు?న్నారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంటున్నారు. దాహం వేయకపోయినా ప్రతి గంటకు నీరు తాగుతూ ఉండాలని.. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్, నిమ్మరసం వంటి పానీయాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ స్థాయిని కాపాడుతాయని సూచిస్తున్నారు. మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని, కెఫీన్ ఉండే కాఫీ, టీ, ఆల్కహాల్‌ను దూరంగా ఉండాలంటున్నారు. లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా కళ్లద్దాలను వాడటం మర్చిపోవద్దని చెబుతున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళ ప్రయాణాలు చేయవద్దని.. ఒకవేళ బయట ఉన్నప్పుడు తల తిరగడం, వాంతులు లేదా నీరసం అనిపిస్తే వెంటనే నీడకు చేరుకోవాలని సూచిస్తున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఆయా జిల్లాల్లో హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. మధ్యాహ్నం వేళ ఉపాధి హామీ పనులు నిర్వహించకూడదని, ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద నీడ సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఈ వారం రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు

## తెలుగు రాష్ట్రాలకు తాగునీటి విడుదల

-మొదటిపేజీ తరువాయి

6 టీఎంసీలు వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతిచ్చింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలిపిన తెలంగాణ సాగర్‌లో ఏపీకి 10 టీఎంసీలు పోగా మిగిలిన మొత్తం నీరు తమకే చెందుతుందని తెలిపింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఈ నెల 14న మరోసారి సమావేశం**

త్రిసభ్య కమిటీ సమావేశం సాఫీగా సాగిందని ఏపీ ఈఎన్‌సీ నరసింహమూర్తి తెలిపారు. ఆగస్టు 15 వరకు ఏపీ నీటి అవసరాల కోసం 10 టీఎంసీలు, తెలంగాణకు శ్రీశైలం నుంచి 5, సాగర్ నుంచి 16 టీఎంసీలు వినియోగించుకోవచ్చని ఏపీ ఈఎన్‌సీ ప్రకటించింది. ఈ నెల 14న జరిగే బోర్డు సమావేశంలో మిగిలిన అంశాలపై చర్చిస్తామని పేర్కొంది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలపై చర్చించి నిర్ణయం తీసుకునేందుకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ ఇవాళ సమావేశమైంది. హైదరాబాద్‌లోని జలసౌధ వేదికగా కేఆర్?ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీ నర్సింహమూర్తి సమావేశమయ్యారు.

## అప్పు పుట్టదు, సర్కార్ పైసా విదిల్చదు

-మొదటిపేజీ తరువాయి

మొత్తం రూ.4,900 కోట్లు బ్యాంకు రుణాలు తీసుకుంది. 2033 వరకు రుణాలకు ప్రతినెలా రూ.110 కోట్ల కిస్తీ చెల్లించాలి. గుత్తేదారులకు పెండింగు బిల్లులు ఇవ్వడం కోసం ఇటీవల మరో రూ.300 కోట్ల బ్యాంకు రుణం తీసుకుంది. దీంతో మొత్తం బల్దియా తలపై ప్రస్తుతం రూ.5,200 కోట్ల అప్పులున్నాయి.

**పన్ను ఎలా కడతారని అధికారుల సందేహం**

హైదరాబాద్ పరిధిలో మూడు కార్పొరేషన్ల విభజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సీజీజీ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నిపుణులతో కమిటీ నియమించింది. అప్పులను ప్రభుత్వం భరించాలని కమిటీ సిఫార్సు చేసింది. కానీ ఆ విజ్ఞప్తిని పట్టించుకునేవారే లేరు. హైదరాబాద్‌లోని ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల పన్ను బకాయిలను చెల్లిస్తామని సర్కారు భరోసా ఇచ్చింది. కానీ ఆర్థిక ఇబ్బందుల్లో సంస్థలు ఎలా పన్ను కడతాయని అధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

**గతేడాదిలో రూ.3 వేల కోట్ల నిధులు విడుదల**

ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా జీహెచ్ఎంసీకి వాటాగా అందాల్సిన స్టాంప్ డ్యూటీ సర్ ఛార్జీ బకాయిలూ కొన్ని ఏళ్లుగా విడుదల కావట్లేదు. గత సంవత్సరం రూ.3 వేల కోట్ల నిధులను విడుదల చేయడంతో బల్దియా ఊపిరి పీల్చుకుంది. నెలల వ్యవధిలోనే సర్కారు మళ్లీ ఆ నిధులను వెనక్కి తీసుకుంది. ఎప్పుడు తిరిగిస్తుందనే హామీ కూడా ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు.

**2026-27 ఆర్థిక ఏడాది ప్రతిపాదనలపై చర్చ జరగలేదు**

అప్పటి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గతంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరం పద్ద ప్రతిపాదనలపై చర్చ జరగలేదు. దీంతో రూ.11.460 కోట్ల ముసాయిదా పద్దును పచ్చజెండా ఊపుతూ సంతకాలు చేశారు. త్వరలోనే ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి పద్దుపై చర్చ నిర్వహిస్తామని గతంలో అన్నారు. ఆ సమావేశంలో బడ్జెట్?కు ఆమోదం తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని బల్దియా స్పష్టం చేసింది. కానీ పద్దుతో కాకుండా మరో 22 తీర్మానాలు సమావేశంలో ఆమోదముద్ర పొందాయి. గతంలో జీహెచ్?ఎంసీ వెబ్?సైట్?లో కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాల అమలు, సంరక్షణ, నిర్వహణ సేవలందించే సంస్థల కోసం టెండరు పిలవాలని నిర్ణయం తీసుకున్నారు. మూడేళ్ల కాలపరిమితికి సేవలందించే సంస్థలను ఆహ్వానిస్తూ టెండరు పిలవాలని అప్పుడే నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు ఏదీ లేదు.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు ముహూర్తం ఫిక్స్..!

-మొదటిపేజీ తరువాయి

విధివిధానాలను మే 21న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయించనున్నట్లు తెలిపారు.

**నియోజకవర్గమే యూనిట్‌గా స్థలాల గుర్తింపు**

పేదలకు ఇచ్చే ఇళ్లు వారి జీవనోపాధికి ఆటంకం కలగకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం 5-8 కిలోమీటర్ల పరిధిలో నివాస స్థలాలు గుర్తించాలని నిర్ణయం. లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి లేదా నియోజకవర్గానికి గరిష్టంగా 5 నుంచి 8 కి.మీ. పరిధిలోనే ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం నగరానికి 20-30 కి.మీ. దూరంలో డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించడం వల్ల లబ్ధిదారులు అక్కడికి వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఆ తప్పు పునరావృతం కాకుండా మురికివాడలు, ప్రభుత్వ భూములు, భూదాన్ భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. మే నెలాఖరు నాటికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లను కేటాయించాలి. ఇందిరమ్మ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస వసతులు కల్పించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోవాలనుకునే అర్హులకు ఈ నెలాఖరులోగా మంజూరు పత్రాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**ఆక్రమణలపై ఉక్కుపాదం**

ప్రభుత్వ భూమి అంగుళం కూడా అన్యాక్రాంతమైతే సహించేది లేదని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా భూముల రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, మల్కాజిగిరి ఘటనను ఉదాహరణగా చూపుతూ సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలకు ఆదేశించారు. రెవెన్యూ, ఫారెస్ట్ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్పీకర్ ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొని, పేదరికమే ప్రాతిపదికగా, ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని అధికారులకు సూచించారు.ఖ

## హైదరాబాద్‌లో మహిళల సేఫ్టీ ఎక్కడ...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి మహిళల భద్రత ఎలా ఉందో తెలుసుకోవాలని భావించిన మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతికి చేదు అనుభవం ఎదురైంది. స్వయంగా ఆమె సాధారణ దుస్తుల్లో రోడ్డుపైకి వెళ్లగా, పలువురు వ్యక్తులు ఆమెను వేధించే ప్రయత్నం చేశారు. ఒక ఐపీఎస్ అధికారిణికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్య మహిళల పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ సాహసోపేతమైన ఆపరేషన్ మరియు అందులో తేలిన నగ్న సత్యాల గురించి ఈ కథనం..కొత్తగా ఏర్పడిన మల్కాజిగిరి కమిషనరేట్ బాధ్యతలు చేపట్టిన బి. సుమతి , మే 2వ తేదీ అర్ధరాత్రి దిల్‌సుఖ్‌నగర్ వీధుల్లోకి వెళ్లారు. ఆమె వెంట గన్‌మెన్లు కానీ, యూనిఫాం పోలీసులు కానీ లేరు. ఒక సాధారణ మహిళలా బస్సు కోసం ఎదురుచూస్తున్నట్లుగా ఆమె బస్టాప్‌లో నిలబడ్డారు. నగరంలో మహిళలు అర్ధరాత్రి వేళ ఎంత ధైర్యంగా తిరగగలరో ప్రత్యక్షంగా చూడటమే ఆమె ఉద్దేశ్యం. నిమిషాల్లోనే మొదలైన వేధింపులు: ఆమె రోడ్డుపై నిలబడిన కొద్దిసేపటికే అసలు రంగు బయటపడింది. టీనేజర్ల నుండి మధ్యవయస్కుల వరకు చాలా మంది ఆమెను సమీపించి అసభ్యకరమైన కామెంట్స్ చేశారు. కొందరైతే ఏకంగా అసభ్యంగా ప్రవర్తించే ప్రయత్నం చేశారు. ఇక అక్కడ వాహనాలు తిరుగుతున్నా, ఆమె సాధారణ దుస్తుల్లో ఉండటంతో ఎవరూ గుర్తుపట్టలేదు. సుమారు మూడు గంటల పాటు ఆమె అదే ప్రాంతంలో ఉండి అక్కడి పరిస్థితులను గమనించారు చివరికి తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో ఒక కానిస్టేబుల్ ఆమెను గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఆమెను వేధించిన సుమారు 40 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇక వీరిలో ఎక్కువ మంది హాస్టళ్లలో ఉంటూ చదువుకునే విద్యార్థులు కావడం గమనార్హం. పట్టుబడిన వారిలో చాలా మంది మద్యం, గంజాయి మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కౌన్సెలింగ్‌తో బుద్ధి చెప్పిన వైనం:అదుపులోకి తీసుకున్న వారిని కేవలం జైలుకు పంపడమే కాకుండా, వారి తల్లిదండ్రుల సమక్షంలో కమిషనర్ సుమతి గారు స్వయంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఒక మహిళ ఒంటరిగా కనిపిస్తే గౌరవించాల్సింది పోయి, వేధించడం ఎంతటి నేరమో వారికి అర్థమయ్యేలా చెప్పారు. ఇక ఈ ఆపరేషన్ తర్వాత ఆ ప్రాంతంలో డ్రోన్లతో నిఘా పెంచడమే కాకుండా షీ టీమ్స్ గస్తీని మరింత ముమ్మరం చేశారు.

## విదేశీ మారక ద్రవ్యం నిల్వచేయడానికే..

# గతంలో ఇందిర... ఇప్పుడు మోడీ





**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ ఏడాది పాటు బంగారం కొనవద్దని చేసిన విజ్ఞప్తిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. రాజకీయ వర్గాల్లో దీనిపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్ గాంధీ స్పందిస్తూ.. ప్రధాని ప్రతిసారీ బాధ్యతను ప్రజలపై నెట్టివేసి, జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటున్నారని విమర్శించారు. అయితే, ఒక దేశ నాయకుడు ప్రజలను బంగారం కొనవద్దని కోరడం ఇదే మొదటిసారి కాదు. ఇందిరా గాంధీ నుంచి పి.చిదంబరం వరకు గతంలో ఇలాంటి విజ్ఞప్తులు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను ఆదుకోవడానికి బంగారం కీలకంగా మారిన 4 సందర్భాలు ఇవే.

**1962: నగలని దానం చేసిన ఇందిరా గాంధీ**

1962 భారత-చైనా యుద్ధ సమయంలో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ రక్షణ నిధికి బంగారం, నగదు దానం చేయాలని కోరారు. సాయుధ దళాల సంక్షేమం కోసం ఈ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఇందిరా గాంధీ స్వయంగా 367 గ్రాముల బంగారు ఆభరణాలను దానం చేశారు.

**1967: ఇందిరా గాంధీ విజ్ఞప్తి**

జూన్ 6, 1967న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ప్రజలను బంగారం కొనవద్దని కోరారు. ఆ సమయంలో భారత విదేశీ మారక నిల్వలపై తీవ్ర ఒత్తిడి ఉంది. 1965 పాకిస్థాన్ యుద్ధం తర్వాత దేశం కరువును ఎదుర్కొంటోంది. విదేశీ మారక నిల్వలు దాదాపు సున్నాకి పడిపోయాయి. అటువంటి క్లిష్ట సమయంలో ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి క్రమశిక్షణతో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

1991: దేశాన్ని దివాళా తీయకుండా కాపాడిన బంగారం

1991లో భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడింది. చమురు, ఎరువుల దిగుమతుల కోసం విదేశీ మారక నిల్వలు కేవలం 3 వారాలకు మాత్రమే సరిపోయేలా ఉన్నాయి. అప్పుడు భారత్ తన వద్ద ఉన్న 20 టన్నుల బంగారాన్ని విదేశీ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి 200 మిలియన్ డాలర్లను సేకరించింది. ఆ తర్వాత మరో 47 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు పంపింది. ఈ నిర్ణయమే దేశాన్ని దివాళా తీయకుండా కాపాడింది.

**2013: పి. చిదంబరం విజ్ఞప్తి**

యూపీఏ ప్రభుత్వ హయాంలో 2013లో అప్పటి ఆర్థిక మంత్రి పి. చిదంబరం కూడా ప్రజలను బంగారం కొనవద్దని కోరారు. "భారత ప్రజలు నా కోరిక ఒకటి నెరవేర్చాలంటే.. అది బంగారం కొనకపోవడమే" అని ఆయన పేర్కొన్నారు. అప్పట్లో కరెంట్ అకౌంట్ లోటు 6.7 శాతానికి చేరడంతో బంగారు దిగుమతులను తగ్గించడానికి ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 8 శాతానికి పెంచింది.

**మోదీ ఏమన్నారు?**

ప్రస్తుత పశ్చిమ ఆసియా సంక్షోభం నేపథ్యంలో విదేశీ మారక ద్రవ్యం అనవసరంగా బయటకు వెళ్లకుండా ఉండటానికి, ఏడాది పాటు అనవసరమైన బంగారం కొనుగోళ్లు ఆపాలని ప్రధాని మోదీ కోరారు. అలాగే ఇంధనాన్ని ఆదా చేయడం ద్వారా దేశ ఆర్థిక స్థితిని బలోపేతం చేయవచ్చని ఆయన సూచించారు.

# గద్వాల విజయలక్ష్మీకి మహిళా కమిషన్ చైర్ పర్సన్



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల్ విజయలక్ష్మి, ఇతర సభ్యుల నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మహిళా కమిషన్ చట్టం, 1998 ప్రకారం.. చైర్‌పర్సన్‌తో పాటు మరో ఆరుగురు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉ.వా.శీ.జీ. 637 (మే 11న) ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కమిషన్‌లో వివిధ రంగాలకు చెందిన మహిళలకు సభ్యులుగా అవకాశం కల్పించారు. తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మకు కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించారు.

మహిళా కమిషన్ చైర్ పర్సన్, సభ్యుల నియామక వివరాలు..

చైర్‌పర్సన్: గద్వాల్ విజయలక్ష్మి
సభ్యురాలు: కాసోజు శంకరమ్మ
సభ్యురాలు: చిత్యాల శ్వేత
సభ్యురాలు: శశికళ యాదవ రెడ్డి
సభ్యురాలు: సదా లక్ష్మి
సభ్యురాలు: ఎస్. రాధా బాయి
సభ్యురాలు: ఉజ్మా ఆషాయ్ షాకిరా

మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం దిశగా ఈ కొత్త కమిషన్ సమర్థవంతంగా పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నియామకాలపై స్పందించిన చైర్‌పర్సన్, సభ్యులు, తమపై నమ్మకం ఉంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

2020లో ఏర్పాటైన మహిళా కమిషన్‌కు చైర్‌పర్సన్‌గా నియమితులైన సునీతా లక్ష్మారెడ్డి.. 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో కమిషన్ పదవికి రాజీనామా చేశారు. 2024 జులైలో నేరెళ్ల శారదకు మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా నియమించారు. అయితే కమిషన్ పదవీకాలం ఈ ఏడాది జనవరిలో ముగియడంతో గద్వాల్ విజయలక్ష్మీ చైర్‌పర్సన్‌గా రేవంత్ ప్రభుత్వం కొత్త మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

**ఎవరీ గద్వాల్ విజయలక్ష్మీ..**

గద్వాల్ విజయలక్ష్మి తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన మహిళా నాయకురాలు. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు, వసంత కుమారి దంపతులకు హైదరాబాద్‌లో జన్మించిన ఆమె, విద్యాభ్యాసం ఇక్కడే పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని హోలీ మేరీ స్కూల్‌లో పదవ తరగతి, రెడ్డి మహిళా కాలేజీలో డిగ్రీ, భారతీయ విద్యాభవన్‌లో జర్నలిజం, సుల్తాన్ ఉల్ ఉలూమ్ లా కాలేజీలో ఎల్ఎల్‌బీ చదివారు. 1988లో గజ్వేల్‌కు చెందిన బాబిరెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్న అనంతరం ఆమె అమెరికా వెళ్లి, అక్కడ కరోలినా యూనివర్సిటీలో కార్డియాలజీ విభాగంలో రీసెర్చ్ అసిస్టెంట్‌గా 18 ఏళ్ల పాటు పనిచేశారు. రాజకీయాలపై ఉన్న ఆసక్తితో 2007లో భారత్‌కు తిరిగి వచ్చిన విజయలక్ష్మి, తన అమెరికా పౌరసత్వాన్ని వదులుకున్నారు. 2016లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బంజారాహిల్స్ కార్పొరేటర్‌గా తొలిసారి విజయం సాధించారు. 2021లో రెండోసారి అదే స్థానం నుండి గెలుపొంది, హైదరాబాద్ మహానగరానికి మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2024 మార్చిలో ఆమె బీఆర్ఎస్‌ను వీడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి జీహెచ్ఎంసీ మేయర్‌గా కొనసాగారు. ఇటీవల ఆమె పదవీకాలం ముగిసింది. ఆమె సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం గద్వాల్ విజయలక్ష్మిని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# సైకాలజిస్టుల సేవలు అత్యంత కీలకం

## హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ




**హైదరాబాద్ :** ప్రస్తుత సమాజంలో మానసిక ఆరోగ్యం అత్యంత కీలకమని, ఆ దిశగా నిరంతరం శ్రమిస్తున్న సైకాలజిస్టుల సేవలు అభినందనీయమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. సైకాలజిస్టులకు వృత్తిపరమైన భరోసా, భద్రత కల్పించేందుకు 'సైకాలజిస్ట్ కౌన్సిల్' ఏర్పాటు ఎంతో అవసరమని, ఆ దిశగా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ క్లబ్ నందు తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ (ఇఖం) ఆధ్వర్యంలో నిర్వహించిన "దశాబ్ది ఉత్సవాల అవార్డుల ప్రదానోత్సవం" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెచ్చరిల్లుతున్న విపరీత ధోరణులకు మానసిక ఆరోగ్యం లోపించడమే ప్రధాన కారణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒత్తిడిని జయించడానికి ప్రతి ఒక్కరూ యోగా, ప్రాణాయామం వంటివి అలవరచుకోవాలని సూచించారు. జాతీయ మహిళా కమిషన్ (త్రిపురాణ వెంకటరత్నం)సలహాదారు సామాజిక దుర్ఘటనలను రూపుమాపడానికి కౌన్సెలింగ్ ఒక పదునైన ఆయుధంలా పనిచేస్తుందని, వేధింపులకు గురైన మహిళల్లో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత సైకాలజిస్టులపై ఉందని పేర్కొన్నారు. గౌరవ అతిథి ఇం ప్రముఖ నిర్మాత ఉ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ ఇఖం పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం అభినందనీయమని అన్నారు. సమాజంలో జరుగుతున్న అకృత్యాలు, ఆత్మహత్యలను నివారించడంలో సైకాలజిస్టుల పాత్ర వెలకట్టలేనిది తెలిపారు. కుటుంబాల్లో తలెత్తే వివాదాలు విడాకులకు దారి తీస్తున్నాయని, డిప్రెషన్కు గురవుతున్న వారికి సరైన సమయంలో కౌన్సెలింగ్ అందించి వారిని కాపాడాలని కోరారు. మానసిక వైకల్యం లేని సమాజాన్ని నిర్మించి, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపాల్సిన గురుతర బాధ్యత సైకాలజిస్టులపై ఉందని అన్నారు. డా. మోతుకూరి రాంచందర్ (ఇఖం రాష్ట్ర అధ్యక్షులు) అసోసియేషన్ పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమాజంలో మానసిక సమస్యల పరిష్కారానికి మే 5 నుండి 15 వరకు వివిధ మానసిక ఆరోగ్య సదస్సులు మరియు ఉచిత కౌన్సెలింగ్ సేవలు మరియు అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తామని ప్రకటించారు. అవార్డుల ప్రదానం: ఈ వేదికల్లో భాగంగా విశేష సేవలు అందించిన వారికి 14 మందికి: 'ఫ్యూమెన్ ఐకాన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైకాలజీ అవార్డ్', 08 మందికి: 'మైండ్ అండ్ మెరిట్ అవార్డ్'20 మందికి: 'డెకేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డ్' కింది అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్టు డా. హరిణి, వి.వి.ఎస్. వసుంధర, డా. పూర్ణిమ నాగరాజ మరియు సంఘ నాయకులు శ్రీపూజ, సుధాకర్, కృష్ణసాహితి, బి. నారాయణ రావు, సునయన, రాజు ఆచార్య, దేదీప్య, వశిష్ఠ, విశాల శ్రీకాంత్ మజ్జిగ తదితరులు పాల్గొన్నారు

### ఇస్కాన్ సన్యాసిని విడుదల చేయండి

**హైదరాబాద్ :** బంగ్లాదేశ్‌లో 500 రోజులకు పైగా జైలులో ఉన్న ఇస్కాన్ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుకు తక్షణమే న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఆయనకు వైద్య సహాయం అందించడంతో పాటు, వెంటనే బెయిల్ మంజూరు చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొందరు మానవ హక్కుల కార్యకర్తలు ప్రదర్శిస్తున్న మౌనాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఈ అంశంపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. "500 రోజులకు పైగా జైలు, పదేపదే బెయిల్ నిరాకరణ. ఆయన తరఫు న్యాయవాదులను కూడా కోర్టు హాలులో బెదిరిస్తుంటే ఇక న్యాయం ఎలా జరుగుతుంది? మైనారిటీ హిందూ సమాజం హక్కుల కోసం పోరాడటం నేరమా?" అని ప్రశ్నించారు. కాషాయ వస్త్రాలు ధరించిన ఒక ఆధ్యాత్మిక గురువును నేరస్థుడిలా చూస్తూ, ఆయన గొంతు నొక్కుతుంటే ప్రపంచం మౌనంగా ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు."కొన్ని అంశాలపై హ్యాష్‌ట్యాగ్‌లతో రాత్రికి రాత్రే స్పందించే పక్షపాత సెక్యులరిస్టులు, సెలెక్టివ్ మానవ హక్కుల కార్యకర్తలు ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారు? వారి మానవత్వానికి కూడా ఫిల్టర్ ఉందా?" అని పవన్ విమర్శించారు. చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుకు వెంటనే న్యాయపరమైన సహాయం, వైద్యం అందించి, బెయిల్‌పై విడుదల చేయాలని ఆయన కోరారు.

### ఫీల్ ది జైల్...

### వినూత్నంగా ఆలోచిస్తున్న జైళ్ల శాఖ

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని చంచల్ గూడ సెంట్రల్ జైలు వేదికగా తెలంగాణ కారాగార శాఖ ఒక వినూత్న అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. సమాజంలో నేరాల పట్ల అవగాహన కల్పించడానికి, జైలు జీవితంలోని కఠినతలను ప్రజలకు పరిచయం చేయడానికి "ఫీల్ ది జైల్" (ఈవవశ్రీ ఎ్తష ఏజీఱశ్రీ) కార్యక్రమాన్ని, అత్యాధునిక తెలంగాణ జైలు మ్యూజియంను మంగళవారం (మే 12, 2026)న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఘనంగా ప్రారంభించారు. ఒకప్పుడు శిక్షా కేంద్రాలుగా మాత్రమే ఉన్న జైళ్లు, నేడు సంస్కరణా నిలయాలుగా ఎలా మారాయో ఈ మ్యూజియం కళ్లకు కడుతుందని గవర్నర్ ఈ సందర్భంగా కొనియాడారు.

**తెలంగాణ జైలు మ్యూజియం ప్రత్యేకతలు:**

గతంలో సంగారెడ్డిలో ఉన్న జైలు మ్యూజియం భవనం శిథిలావస్థకు చేరడంతో, దానిని ఆధునిక హంగులతో చంచల్ గూడకు తరలించారు. చారిత్రక సాక్ష్యాలు: పురాతన కాలం నాటి జైలు రికార్డులు, ఖైదీలకు వేసే సంకెళ్లు, గొలుసులు, ఉరిశిక్షకు సంబంధించిన అరుదైన వస్తువులను ప్రదర్శనకు ఉంచారు.

జీవన విధానం: ఖైదీల బ్యారక్ నమూనాలు, పెయింటింగ్ గ్యాలరీలు, ఆడియో-విజువల్ ప్రజెంటేషన్ల ద్వారా జైలు చరిత్రను వివరించారు.

చారిత్రక సేవలు: 1961-68 మధ్య నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణంలో ఖైదీలు చేసిన సేవలను ప్రత్యేక విభాగంలో ప్రదర్శించడం విశేషం.సాధారణ ప్రజలు కూడా జైలు జీవితం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా అనుభవించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నిర్ణీత రుసుము చెల్లించి 12 గంటలు లేదా 24 గంటల పాటు జైలులో గడపవచ్చు. ఇందులో ఖైదీల వస్త్రధారణ, జైలు భోజనం, కఠినమైన క్రమశిక్షణ, రోజువారీ కార్యకలాపాలు ఖైదీల మాదిరిగానే ఉంటాయి. ఇది కేవలం వినోదం కోసం కాదు; జైలు జీవితంలోని ఇబ్బందులను చూడటం ద్వారా యువత నేరాల వైపు వెళ్లకుండా ఉండాలని, చట్టాల పట్ల గౌరవం పెరగాలని అధికారులు భావిస్తున్నారు.సందర్శకుల సౌకర్యార్థం జైలు శాఖలో కేఫెటేరియాను ఏర్పాటు చేశారు. ఈ అనుభవాన్ని పొందాలనుకునే వారు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 94946 32046 నంబర్‌ను సంప్రదించవచ్చు.శిక్ష కంటే సంస్కరణే ప్రధానమని చాటిచెప్పేలా చంచల్ గూడ జైలు చేపట్టిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. జైలు వ్యవస్థపై ఉన్న భయం కంటే, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎలా మలచుకోవాలో వివరించడమే ఈ మ్యూజియం యొక్క అంతిమ ఉద్దేశం.

### కేసు కొట్టి వేయండి..

### మధ్యంతర బెయిల్ ఇవ్వండి -

### హైకోర్టులో బండి కుమారుడి పిటిషన్



**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ చుట్టూ చట్టపరమైన ఉచ్చు బిగుస్తోంది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన పోక్సో కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు ఆయన న్యాయపోరాటం మొదలుపెట్టారు. ఈ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ భగీరథ్ సోమవారం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు వేసవి సెలవులు నడుస్తుండటంతో, భగీరథ్ తరపు న్యాయవాదులు అత్యవసరంగా వెకేషన్ బెంచ్ ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం, దీనిపై విచారణను మే 14 గురువారం కు వాయిదా వేసింది. ఆ రోజున వెకేషన్ బెంచ్ ఇచ్చే ఉత్తర్వులపై భగీరథ్ అరెస్టు ఉంటుందా లేదా అన్నది తేలనుంది.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో 17 ఏళ్ల మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భగీరథ్‌పై మే 8న పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. గత ఏడాది డిసెంబర్‌లో మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌లో ఈ వేధింపులు జరిగినట్లు బాధితురాలి కుటుంబం ఆరోపించింది. కాగా, ఈ కేసు నమోదు కావడానికి కొద్ది గంటల ముందే భగీరథ్ కరీంనగర్‌లో సదరు బాలిక కుటుంబంపై హనీట్రాప్, బ్లాక్ మెయిల్ ఆరోపణలతో ఎదురు ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలో విచారణ ముమ్మరంగా సాగుతోంది. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం అందుతున్న తరుణంలో, హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. పోక్సో కేసులో నిబంధనలు అత్యంత కఠినంగా ఉండటంతో, హైకోర్టు మధ్యంతర ఉపశమనం కల్పిస్తుందా? లేదా? అన్నది ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసు విచారణకు సంబంధించి ఇప్పటికే పేట్ బషీరాబాద్ పోలీసులు ప్రాథమిక నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

### రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్‌లో

### గంజాయి వ్యతిరేక అవగాహన సదస్సు...

**రేణిగుంట :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తిరుపతి జిల్లా ఈగల్ టీమ్ సీఐ జయచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 'ఈగల్' ఆధ్వర్యంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ.. సమాజానికి శాపంగా మారిన గంజాయిని నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులు, యువత సరదా కోసం అలవాటు చేసుకుంటే వ్యసనాలు వారి జీవితాలను చీకటిమయం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రవాణా చేసినా, విక్రయించినా లేదా వినియోగించినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1907 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.